# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 457 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,శుక్రవారం.05.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఎస్ ఎల్ బి సి పనుల పునరుద్ధరణపై సీఎం రేవంత్ సమీక్ష

### సమీక్షకు హాజరైన మంత్రి ఉత్తమ్‌కుమార్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

ఎస్ ఎల్ బి సి.తెలంగాణకు అత్యంత కీలకం ఎస్ ఎల్ బి సి. పనులు ఆలస్యం కావడానికి వీలులేదు 2027 డిసెంబర్ 9లోగా ఎస్ ఎల్ బి సి .పూర్తి చేయాలి అటవీశాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఎస్ ఎల్ బి సి కి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలు వాడుకోవాలి నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలి–సీఎం రేవంత్

## భట్టి విక్రమార్క వరద నష్టం నివేదికతో కేంద్ర సహాయం కోరిన తెలంగాణ మంత్రులు

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**



బట్టి విక్రమార్కతాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు.

భట్టి విక్రమార్క మాట్లాడుతూ, “సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కూడా కలవబోతున్నాం. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరతాం” అని తెలిపారు. ఇక వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. “మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటిస్తున్నారు. ప్రాథమిక నివేదికను సాయంత్రం హోం మంత్రి అమిత్ షాకు అందజేస్తాం. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం” అని తెలిపారు.

అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. “బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేస్తాం” అని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

## తెలంగాణలో వరదలు జాతీయ విపత్తుగా ప్రకటించాలిఅమిత్ షాను కోరిన భట్టి, తుమ్మల



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వివరించారు. ఆగస్టు 25–28 మధ్యలో కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జి.ఎస్.టి మార్పులతో తగ్గనున్న ఏసిలు, టీవీలు, వాషింగ్ మెషిన్ల రేట్లు. దేనిపై ఎంతంటే

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్**




సెప్టెంబర్ 4స్వాతంత్ర్య దినోత్సవం రోజుల ప్రధాని మోడీ ప్రకటించినట్లుగానే తాజా జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక ప్రకటనలు వెలువడ్డాయి. కేవలం 5 శాతం, 18 శాతం జీఎస్టీ రేట్లను కొనసాగిస్తూ.. 12 శాతం, 28 శాతం జీఎస్టీ స్లాబ్స్ తీసేయటంతో అనేక ఉత్పత్తుల రేట్లు తగ్గుతున్నాయి. దీంతో గృహోపకరణాల నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు రేట్లు తగ్గుతున్నట్లు వెల్లడైంది. సెప్టెంబర్ 3న సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో ఏసీలు, పెద్ద స్క్రీన్ ఉండే టీవీలు, రెఫ్రిజరేటర్లు, వాషింగ్ మెషీన్లపై ఉన్న జీఎస్టీని ప్రభుత్వం 28 శాతం నుంచి 18 శాతం స్లాబ్ రేటు కిందకు తీసుకొచ్చింది. దీంతో రానున్న దసరా, దీపావళి సీజన్లో ఇంటికి అవసరమైన సామాన్లు కొనుక్కునే ప్రజలకు భారీ తగ్గింపులు అందుబాటులోకి రాబోతున్నాయి. టీవీలు, వాషింగ్ మెషిన్లు, ఫ్రిజ్ రేట్లు మోడళ్లను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.5వేల వరకు తగ్గొచ్చని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఏసీల రేట్లు రూ.15వందల నుంచి రూ.2వేల 500 వరకు తగ్గుతాయని తెలుస్తోంది. అయితే మోడళ్ల ప్రకారం ఇది మారుతుంటుంది. ఇకపోతో 32 ఇంచెస్ కంటే చిన్న టీవీలపై జీఎస్టీని 5 శాతంగా నిర్ణయించటం పెద్ద గేమ్ చేంజర్ అని అంటున్నారు వ్యాపారులు. దీంతో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ కొనే టీవీ మోడళ్ల రేట్లు తగ్గుతాయి. ప్రస్తుతం దేశంలో వానలు, అకాల వర్షాల కారణంగా ఏసీలు అమ్మే కంపెనీలైన వోల్టాస్, బ్లూస్టార్, హావెల్స్ ఆదాయం 35 శాతం వరకు తగ్గిన వేళ జీఎస్టీ రేట్ల తగ్గింపు ఊతం ఇస్తుందని సంస్థలు భావిస్తున్నాయి. మొత్తానికి ప్రధాని మోడీ అందించిన దీపావళి గిఫ్ట్ పెద్ద ఆదాయాలను కంపెనీలకు తెచ్చిపెట్టడంతో పాటు మధ్యతరగతికి కొనుగోళ్లపై సేవింగ్స్ పెంచనుంది. రేట్లు తగ్గాక మొబైల్ ఫోన్స్ కొనాలనుకుంటున్న ప్రజలకు జీఎస్టీ మార్పుల వల్ల ఎలాంటి ఊరట లభించ లేదు. గతంలో 18 శాతం జీఎస్టీ రేటు కింద ఉన్న మొబైల్ ఫోన్లను కేంద్రం ఈ సారి కూడా అదే రేటు కింద కొనసాగిస్తోంది. దీంతో మొబైల్ ఫోన్ల రేట్లు తగ్గే అవకాశం లేదని తేలిపోయింది.










## ఏపీలోని అన్ని ప్రాంతాలకు యూరియా పంపిస్తున్నాం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

యూరియాపై వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి.. అసత్య ప్రచారంపై వెంటనే స్పందించాల్సిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే. దుష్ప్రచారంపై సోషల్ మీడియా అడ్మిన్‌దే బాధ్యత.. కుప్పంలో కాల్వలకు నీరు రావట్లేదని దుష్ప్రచారం చేశారు. ముందు జాగ్రత్తగా ఇలాంటి అసత్య ప్రచారాలను నియంత్రించాలి.. సుగాలి ప్రీతి విషయంలో సీబీఐ విచారణ చేయించాలని సీబీఐ డైరెక్టర్‌కు ఇవాళే లేఖ రాయాలని పోలీసులకు సీఎం చంద్రబాబు ఆదేశం. సూపర్ సిక్స్–సూపర్ హిట్ కార్యక్రమం కోసం మంత్రుల కమిటీ. అందరికీ ఆరోగ్య బీమాలో జర్నలిస్టునూ కలపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు.

## రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి కేబినెట్ ఆమోదం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

ఆయుష్మాన్ భారత్– ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదం తెలిపిన కేబినెట్. ఏడాది ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి కేబినెట్ ఆమోదం.



## 75 ఏళ్లలో తొలిసారి ముదిరాజ్ వర్గానికి చెందిన బిడ్డకు మత్స్యశాఖ మంత్రి పదవి దక్కిన చారిత్రాత్మక ఘనత

మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. జడ్చర్లకు భద్రతా కవచం ఆధునిక అగ్నిమాపక కేంద్రం తోడ్పాటు యువతకు ఉపాధి జడ్చర్లలో సెట్విన్ శిక్షణా కేంద్రం తో కొత్త భవిష్యత్తు చాపలు, రొయ్యల పెంపకానికి 122 కోట్ల భారీ కేటాయింపు మంత్రి శ్రీహరి స్పష్టం జడ్చర్ల మున్సిపాలిటీలోని జౌకి నగర్‌లో నిర్మితమైన సెట్విన్ శిక్షణా కేంద్రం మరియు అగ్నిమాపక కేంద్రం భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలు నేడు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై, స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి తో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల భద్రత ప్రాధాన్యం ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక విభాగానికి తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఆధునిక పరికరాలు, సిబ్బంది ఈ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. జడ్చర్ల పరిసర ప్రాంతాలకు ఈ కేంద్రం భద్రతా పరంగా మేలైన తోడ్పాటు అందిస్తుంది అని మంత్రివర్యులు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు నిరుద్యోగ యువతకు టెక్నికల్ నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. జడ్చర్లలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణా కేంద్రం వందలాది యువతకు ఆశాకిరణంగా నిలుస్తుంది. ఈ కేంద్రాల ద్వారా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని, ఉపాధి మార్గాలను సృష్టించుకోవచ్చు అని అన్నారు. ముదిరాజ్ వర్గ సంక్షేమం 75 ఏళ్ల చరిత్రలో ముదిరాజ్ సామాజిక వర్గానికి, మత్స్యశాఖకు నాకు మొదటి మంత్రిగా అవకాశం రావడం గర్వకారణం. నా మొదటి కేబినెట్ సమావేశంలోనే చాపల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసాను. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి 122 కోట్లు కేటాయించారు. అందులో 10 కోట్లు రొయ్యల పెంపకానికి, 84 కోట్లు చాపల కోసం కేటాయించడం జరిగింది. ఇవన్నీ పూర్తిగా పారదర్శకంగా అమలు చేయబడతాయి. ముదిరాజ్ సోదరుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉ ంటుందని మంత్రివర్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## అనుగొండ గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల పరిధిలోని అనుగొండ గ్రామంలో ఆ గ్రామ యువజన సంఘం వారు ఏర్పాటుచేసిన మండపంలో గురువారం నాడు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గణనాథుని దర్శించుకోవడం జరిగినది అంతకుముందు జరిగిన గణనాథుని హెూమం కార్యక్రమం పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరము ఒక నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ నిర్వాహకులు సతీష్ నారాయణ అనిల్ మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు మాజీ సర్పంచి రమేష్ వీరన్న శ్రీనివాసులు తిరుపతి టిఆర్ఎస్ నాయకులు సందపురం అశోక్ కుమార్ గౌడ్ శివారెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నూతన ఇంజనీరింగ్ అధికారులను కలిసిన పాల్వంచ డి ఈ మధుకర్



నివాస్ న్యూస్ పాల్వంచ

నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్ ఫణికుమారి,అలాగే నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రణీత,వెన్నల నాయక్ లను వరంగల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన సీనియర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ..పాల్వంచ పరిధిలో కాలపరిమితి ముగిసినా ప్రారంభంకాని పలు అభివృద్ధి పనులపై సంబంధిత ఏజెన్సీలతో చర్చించి,వాటిని త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వరంగల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు.

## ఎంపీపీ ఎస్ మాదిగప్రోలు విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు వితరణ చేసిన బాలు నాయక్



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

గింజలు సేకరిద్దాం.. నాటుదాం.. చెట్లను నాటుదాం పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం.. ఇదే లక్ష్మీదేవిపల్లి మండలం, మాదిగప్రోలు ఎంపిపిఎస్ విద్యార్థుల సంకల్పం...గురువారం ఏటీఈసి జిల్లా అధ్యక్షులు, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయులు బాలునాయక్ ఎంపీపీ ఎస్ మాదిగప్రోలు పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు మోతిలాల్ పర్యావరణం కోసం చేస్తున్న కృషికి నిదర్శనంగా పాఠశాల వాతావరణ కనబడింది. విద్యార్థులు సేకరించిన వివిధ రకాల గింజలను చూసి అభినందించారు.ఆయన విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారికి బహుమతులుగా పెన్నులు పెన్సిళ్లు రబ్బర్లను వితరణ చేశారు.అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న కొన్ని గింజలను మోతిలాల్ మరియు అంగన్వాడి టీచర్, మిడ్ మీల్ వర్కర్ కలిసి ఆయనకు గింజలను అందజేశారు.

## మక్తల్. లో కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్. సీక్తా పట్నాయక్



నివాస్ న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.ఆడపిల్లలు చదివితే కుటుంబంతోపాటు సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మక్తల్లోని కస్తూర్బా గాంధీ పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ రికార్డులు, స్టాక్ రూమ్, వంటగది మరుగుదొడ్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. వంట గదిని పరిసరాల పరిశుభ్రత సూచనలు చేశారు. నాణ్యమైన కూరగాయలు వాడాలని సిబ్బందికి చెప్పారు.

## ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారిణి కలెక్టరేట్? లోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత




నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

నల్లగొండ రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని కోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.

వివరాల ప్రకారం.. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారిణి ఎం.చరిత రెడ్డి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీలో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం (సెప్టెంబర్ 4) బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపర్చి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్?కు తరలించారు.

## ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

కాకినాడ :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రాచీన, విలువైన, అరుదైన పురాతన వస్తువులు, నాణేలు ఉన్నాయని ప్రజలను నమ్మిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి జి.బిందుమాధవ్ వెల్లడించారు. కాకినాడ సూర్యనారాయణపురానికి చెందిన షేక్ సర్దార్, విశాఖకు చెందిన దువ్వ రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన జమ్ము లక్ష్మీదుర్గ, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామానికి కందవల్లి శ్రీను, కాకినాడ రామారావు పేటకు చెందిన పడాల వెంకటరమణ ఒక ముఠాగా ఏర్పడి వివిధ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీరిపై నిఘా ఉంచి గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి ఆరు నకిలీ ప్రాచీన నాణెలు, ఒక నకిలి ప్రాచీన ప్లేటు, నాలుగు నకిలీ ధృవపత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంప్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రాచీన, విలువైన, అరుదైన వస్తువులు తమ వద్ద ఉ న్నాయని, వాటిని బహిరంగ మార్కెట్లలో అమ్మితే కోట్లలో డబ్బులు వస్తాయని ప్రజలు నమ్మించి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. ప్రాచీన నాణేలు, ప్రాచీన ప్లేట్లను నకిలీ వస్తువులు తయారుచేసి తర్వాత వాటిని టెస్టింగ్ చేయాలని తర్వాత వాటినికొనే పార్టీలను రప్పిస్తామని నమ్మిస్తారన్నారు.

## సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని పూజలోలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ నాయకులు...



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా ఈరోజు చక్రిపురం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని పూజలోలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ గౌడ్,కాలనీ అధ్యక్షులు గడ్డాల పాండు ముదిరాజ్. మొగిలి రాఘవరెడ్డి .పుట్ట సహదేవ్ గౌడ్ .జగన్ మోహన్ రెడ్డి .యాకయ్య. భాస్కర్ రెడ్డి .ఎర్రయ్య. వినోద్ నాయి.గట్టు వెంకటేష్ గుప్తా,నాగరాజు గుప్తా .రాజు. వెంకటేష్ గుప్తా. రవీందర్. తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లై మేనేజర్ సుగుణబాయి ఎఫ్ సిఐ అధికారులతో కలిసి కొల్తూర్ లోనివెంకటరమణ,రాంపల్లిలోని ఫణీంద్ర ఫుడ్స్‌రైస్ మిల్లులను గురువారం తనిఖీ చేసారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఎంఆర్ పురోగతి పరిశీలనలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సివిల్ సప్లై మేనేజర్ సుగుణబాయి ఎఫ్ సిఐ అధికారులతో కలిసి కొల్తూర్ లోని వెంకటరమణ,రాంపల్లిలోని ఫణీంద్ర ఫుడ్స్ రైస్ మిల్లులను గురువారం తనిఖీ చేసారు. అధికారులు ప్రత్యక్షంగా రైస్ మిల్లులను తనిఖీ చేసి ఏటువంటి తేడాలు లేవని తెలిపారు. విజిలెన్స్ అధికారులు వెంకటరమణ రైస్ మిల్లు తనఖీ చేయగా, వారితో పాటు ఎఫ్ సిఐ అధికారులు రాంపల్లిలోని ఫణీంద్ర ఫుడ్స్ రైస్ మిల్లును తనిఖీ చేసి తేడాలు లేవని తెలుపుతూ, అవసరమైన సలహాలు, సూచనలు మిల్లర్లకు అందిస్తూ, సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు...

## గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4



303 కిలోమీటర్లు మేరా కొనసాగనున్న గణేష్ శోభాయాత్రలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన జిహెచ్ఎంసి 13 కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు 30 వేల మందితో పోలీసు బందోబస్తు 160 యాక్షన్ టీంలు నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులు 72 కృత్రిమ కొలనులు 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు హుస్సేన్ సాగర్ లో 9 బోట్లు సిద్ధం 200 మంది గజ ఈతగాళ్లు శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బంది 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అంచనా వేస్తున్న అధికారులు ఖైరతాబాద్ భారీ గణేష్ నిమజ్జనం ఆరో తేదీ మధ్యాహ్నం 1:30 గంటల లోపు పూర్తి చేయాలని భావిస్తున్న అధికారులు

## వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

భద్రాచలం మండలంలో రాజుపేట కాలనీ, ఐ టి డి ఎ రోడ్, ఆదర్శనగర్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఏరియాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు... అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో నేడు సీఎం పర్యటన



కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11:30 గంటలకు లింగంపేట మండలం మోతె గ్రామంలో వరద నష్టాన్ని పరిశీలిస్తారు. తర్వాత కామారెడ్డి టౌన్లోని జీఆర్ కాలనీలో బాధితులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 2:20 గంటలకు కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

# సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)లో కీలక మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న 5,12,18,28% స్లాబ్ లకు 5, 18% పన్ను శ్లాబులే ఉంటాయని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇవి సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నట్టు తెలిపారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన సంస్కరణలకు అన్ని రాష్ట్రాలు మద్దతు తెలిపాయన్నారు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచి, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు

# సామాన్యులకు బిగ్ రిలీఫ్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

జీఎస్ఈ మండలి నిర్ణయంతో సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. చపాతీ, పరోటా, బ్రెడ్డు, బన్నులపై జీఎస్ఈని పూర్తిగా తొలగించనున్నారు. నిత్యావసరాలైన టూత్పేస్ట్, బ్రష్లు, బ్యూటీ ప్రొడక్స్, పాల ఉత్పత్తులు, మాంసం, బిస్కెట్లు, షుగర్ కన్ఫెక్షనరీ, పలు రకాల ఫుడ్స్, గొడుగులు, సైకిళ్లు, వెదురు ఫర్నీచర్, సిమెంట్, ద్విచక్ర వాహనాలు, ఏసీలు, డిష్వాషర్లు, టీవీలు, ఆరోగ్య ఉత్పతులు, జీవిత బీమా పథకాలపై భారం తగ్గనుంది

# కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజాల రీసైక్లింగు ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ఆరు సంవత్సరాల పాటు (2025-31 వరకు) వర్తిస్తుంది. దీని ద్వారా బ్యాటరీ వ్యర్థాలు, ఇ-వ్యర్థాలను రీసైకిల్ చేస్తారు. ఇది దాదాపు రూ. 8,000 కోట్ల పెట్టుబడులు, 70 వేల ఉద్యోగాలను సృష్టించగలదని అంచనా.


# ఫేక్ చేసిన ప్రతి పేటీయం ఎకౌంటు పై చట్ట పరమైన చర్యలు



కుప్పం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

కుప్పంలో హంద్రీనీవా కాలువల్లో కృష్ణా నీళ్ళు పారటం లేదు, ఎండిపోయాయి, నీళ్ళు ఆపేసారు అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్న, ప్రతి ఒక్క సోషల్ మీడియా పోస్టింగ్ పై కుప్పం పోలీసులు చర్యలకు ఉపక్రమించారు.. ఫేక్ ప్రచారాలతో రైతులు ఆందోళన పడేలా చేసిన వారి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఈ ఫేక్ ప్రచారం మొదట ఎవరు మొదలు పెట్టారు, వాళ్ళకు ఆ పోస్ట్ పెట్టమని ఎవరు పంపించారు, ఇలా పూర్తి వివరాలతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విదేశాల్లో ఉండి ఫేక్ చేస్తున్న వారికి కూడా చట్ట పరమైన చర్యలు ఉంటాయి.

# న్యూసెన్స్ చేస్తే జైలులో వేస్తాండ్రామాలాడితే తడాఖా చూపిస్తాం సీఎం చంద్రబాబు వార్నింగ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

ఏపీలోని తాజా రాజకీయ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సారి డిఫరెంట్గా ఫుల్ ఖుషీగా.. నవ్వుతూ.. హుషారుగా.. ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడారు. వివిధ అంశాలపై ప్రసంగించిన చంద్రబాబు.. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీపై కన్నెర్ర చేశారు. జగన్ టార్గెట్గా పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్, వార్నింగ్లు ఇచ్చారు. ప్రధానంగా..వైసీపీ ప్రతిపక్ష హోదా అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా ఎప్పుడిస్తారో.. ప్రజాస్వామ్యం అంటే ఏంటో తెలుసుకోవాలని మాజీ సీఎం జగన్కు సూచించారు. వైసీపీ అసత్య ప్రచారాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

ఇక.. రెండు రోజుల క్రితం పులివెందుల పర్యటనలో ఉల్లి, చీనీ పంటల రైతుల సమావేశంలో మాజీ సీఎం జగన్ చేసిన కామెంట్స్పై చంద్రబాబు ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో పులివెందులకు నీళ్లు కూడా ఇవ్వలేకపోయారంటూ జగన్పై సెటైర్లు వేశారు. డ్రామాలాడితే తడాఖా అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

మొత్తంగా.. ఏపీ సీఎం చంద్రబాబు డిఫరెంట్ స్టయిల్లో ప్రెస్మీట్ నిర్వహించారు. ఎప్పుడూ కూల్గా మాట్లాడే చంద్రబాబు.. గతానికి భిన్నంగా వార్నింగ్లతో.. మాస్ లీడర్లా మారిపోయారు. అదేసమయంలో.. కొందరు వైసీపీ నేతలు కావాలని రెచ్చగొడితే రెచ్చిపోవద్దని.. సంయమనం పాటించాలని టీడీపీ వర్గాలకు సూచించారు సీఎం చంద్రబాబు..

# అభివృద్ధి పేరుతో పర్యావరణం ధ్వంసం చేయొద్దు

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : అడవుల నరికివేతపై సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేత ఇలాగే కొనసాగితే.. మనకు అడవులు లేకుండా పోతాయని వ్యాఖ్యానించింది. అభివృద్ధి అవసరమే కానీ పర్యావరణం, ప్రాణాలను పణంగా పెట్టడం సరికాదు " భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవారు వ్యాఖ్యానించారు. ఈ అంశంపై జోక్యం చేసుకోవాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. పర్యావరణ హననంపై తమ వైఖరి తెలియజేయాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, భారత జాతీయ రహదారి అథారిటీ (ఎన్హెచ్ఎఐ)కి నోటీసులు జారీ చేసింది. పదేపదే మెరుపు వరదలు, హిమాలయాల్లో అక్రమంగా నరికివేయబడిన చెట్ల దుంగలు నదుల్లో ప్రవహించడాన్ని ప్రస్తావిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవల వరద నీటిలో భారీ సంఖ్యలో చెట్ల దుంగలు కొట్టుకువెళు తున్న దృశ్యాలు సోషల్మీడియాలో వైరల్గా మారిన సంగతి తెలిసిందే. ఉత్తరాఖండ్, హిమాచల్ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో మెరుపు వరదల గురించి కోర్టు తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పర్యావరణ పరంగా సున్నితమైన హిమాలయాల్లో అడవులను నరికివేయడంతో పదే పదే ప్రకృతి విపత్తులు, మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొంది.

# సేమ టు సేమ్ కవిత-షర్మిల పొలిటికల్ బాధితులా..!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4



తెలంగాణకు చెందిన నాయకురాలు, బీఆర్ఎస్ పార్టీకి తాజాగా రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత వ్యవహారం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఏపీకి చెందిన వైఎస్ షర్మిల విషయం కూడా తెర మీదకు వచ్చింది. ఇద్దరూ ఫైర్ బ్రాండ్ నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రుల కుమార్తెలు కావడం, ఇద్దరికీ రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురు కావడం వంటివి చర్చనీయాంశంగా మారాయి. ఏపీలో షర్మిల, తెలంగాణలో కవిత ఇద్దరూ ఒకే తరహా బాధితులు అనే వాదన వినిపిస్తోంది.

ఏపీలో జగన్ కోసం పాదయాత్ర చేసి, వైసిపిని నిలబెట్టి, జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీ ఇబ్బంది పడకుండా చేశారు అనే విషయం షర్మిల విషయంలో అందరికీ తెలిసిందే. అయితే ఆమెకు పార్టీలో ప్రాధాన్యం లేకుండా%ా% పార్టీలో ఎటువంటి పదవులు ఇవ్వకుండా చేశారన్నది మరో చర్చ. దీంతో షర్మిల తెలంగాణకు వెళ్లిపోయి అక్కడ పార్టీ పెట్టుకోవడం ఆ పార్టీని మళ్లీ కాంగ్రెస్లో విలీనం చేసి తిరిగి మళ్ళీ ఏపీకి వచ్చి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు.


ఇక, బీఆర్ఎస్ విషయానికి వస్తే సొంత పార్టీలోనే ఆమె నాయకురాలుగా ఎదిగారు. ఇప్పుడు పార్టీపై చేసిన తీవ్ర విమర్శలు కావచ్చు.. అంతర్గతంగా ఉన్న విభేదాల నేపథ్యంలో కవిత పార్టీకి దూరమయ్యారు. ఎమ్మెల్సీ పదవిని కూడా వదులుకున్నారు. అయితే షర్మిలకు.. కవితకు మధ్య ఒకే తరహా పోలికలు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. ఎందుకంటే షర్మిల పార్టీ కోసం పనిచేశారు. పాదయాత్ర చేశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని నిలబెట్టారు. కానీ, పార్టీ తరఫున ఆమెకు ఎలాంటి పదవులు దక్కలేదు. కనీసం రాజ్యసభకు పంపించాలన్న విన్నపాన్ని కూడా జగన్ పట్టించుకోలేదు.

ఇక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసలు ఏపీలో కూడా షర్మిల కనిపించలేదు. పదవులు టికెట్లు మాట ఎలా ఉన్నా కనీసం ఏపీలో కూడా ఆమె ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. కానీ, కవిత విషయానికి వస్తే పార్టీని డెవలప్ చేయటంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి పేరుతో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి దానిని ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లారు. ఇది తెలంగాణ ఉద్యమానికి ఎంతో దోహద పడింది. ఆ తర్వాత పార్టీలో ఆమె పదవులు కూడా అనుభవించారు.

నిజామాబాద్ ఎంపీగా విజయం దక్కించుకున్నారు. మళ్ళీ 2024 ఎన్నికల్లో కూడా అదే స్థానం నుంచి పోటీ చేశారు కానీ ఓడిపోయారు. దీంతో ఆమెను వెంటనే మండలికి పంపించారు. అంటే ఒక రకంగా పార్టీ కోసం పనిచేసి.. పదవులు తీసుకుని కొంతవరకు సంతృప్తి పడ్డారు అనే చెప్పాలి. షర్మిల విషయానికొస్తే ఈ తరహా పరిస్థితి లేదు. పార్టీ కోసం పని చేశారే తప్ప ఎలాంటి పదవులు అనుభవించలేదు. కాబట్టి ఈ విషయంలో ఇద్దరి మధ్య పోలిక అనేది లేదని చెప్పాలి. అయినప్పటికీ రాజకీయంగా ఇద్దరు బాధితులుగా మిగిలారు.

ప్రస్తుతం షర్మిల పరిస్థితి జాతీయ పార్టీకి అధ్యక్షురాలుగా ఉండటం కలిసి వచ్చే అంశం. భవిష్యత్తులో ఆమెకు రాజ్యసభ ఇచ్చినా మరొకటి ఇచ్చిన ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్న సంతృప్తి అయితే మిగులుతుంది. మరి కవిత విషయం ఏం జరుగుతుంది అనేది చూడాలి.

# ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ ఎత్తేశారు.ఈసారి మీరు కట్టే ప్రీమియం ఎంత తగ్గుతుందో తెలుసుకోండి.




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4 సెప్టెంబర్ 3న స్టార్ట్ అయిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న సంస్కరణల గురించి ప్రకటించారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ పాలసీలపై ఉన్న జీఎస్టీని సున్నాకు తగ్గిస్తున్నట్లు చెప్పారు. గతంలో లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై 18 శాతం జీఎస్టీ అమలులో ఉన్న సంగతి తెలిసిందే. చాలా కాలంగా ఈ రంగం జీఎస్టీ రేటును 12 శాతానికి తగ్గించాలని కోరిగా తాజా సంస్కరణల్లో దీనిని ఏకంగా జీరో జీఎస్టీ కేటగిరీలోకి తీసుకొచ్చింది కేంద్రం. మారిన కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తున్నాయి.

ఉదాహణకు గతంలో ఒక హెల్త్ ఇన్సూరెన్స్ లేదా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీకోసం ప్రీమియం రూ.10వేలు ఉంటే దానిపై 18 శాతం జీఎస్టీ కలిపితే పాలసీదారులు మొత్తంగా రూ.11వేల 800 కట్టాల్సి వచ్చేది. అంటే ఇక్కడ రూ.18వందలు జీఎస్టీ అదనంగా పాలసీ ప్రీమియంపై పడేది. కానీ ప్రస్తుతం ఈ జీఎస్టీ రేటును సున్నా శాతానికి తగ్గించటంతో పాలసీదారులు కేవలం రూ.10వేలు పాలసీ మొత్తం చెల్లిస్తే సరిపోతుంది. అంటే దాదాపు పదివేలకు 18వందల చొప్పున తగ్గింపు అందుకుంటారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మార్పులతో యులిప్ ప్లాన్స్, ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్, టర్మ్ ప్లాన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ జీఎస్టీ, జనరల్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ప్రయోజనం కలగనుంది.

అసలు సమస్య ఇదే..

ప్రస్తుతానికి పాలసీదారులకు జీఎస్టీ మినహాయింపు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో పాలసీ ప్రీమియం రేట్లు పెరగొచ్చనే వాదనలు ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీలు పాలసీదారుల నుంచి కలెక్ట్ చేసే ప్రీమియంపై 18శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నాయి. ఇదే క్రమంలో వారు చెల్లించే ఏజెంట్ కమిషన్, మార్కెటింగ్ ఖర్చులు, ఆఫీసు అద్దెలపై ప్రభుత్వానికి జీఎస్టీ కడుతున్నాయి. దీంతో జీఎస్టీ చట్టాల కింద వారు పన్నులను వసూలు చేస్తున్న వాటికి చెల్లిస్తున్నవాటిని సర్దుబాటు చేసుకుంటున్నారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తున్నాయి. కానీ ఇకపై ప్రీమియంపై జీఎస్టీ లేకపోవటంతో ప్రభుత్వానికి కట్టే జీఎస్టీ తిరిగి క్లెయిమ్ చేసుకోవటానికి కుదరదు. అందువల్ల కంపెనీలు ఇకపై ఆ భారాన్ని కవర్ చేసుకునేందుకు పాలసీల రేట్లు పెంచుతాయని నిపుణులు అంటున్నారు.

# సిమెంట్పై జీఎస్టీ తగ్గింపు.. ఇప్పుడెంత శాతమంటే

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4 దిల్లీసామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగానే సిమెంట్పై కూడా జీఎస్టీ రేటును తగ్గించింది. సిమెంట్పై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో నిర్మాణ వ్యయం తగ్గి, వినియోగదారులు, రియల్ ఎస్టేట్ రంగం లాభపడతాయని రియల్టర్స్ బాడీ క్రెడాయ్ గురువారం తెలిపింది. "సిమెంట్పై జీఎస్టీని తగ్గించడం ఒక మైలురాయి. ఇది రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలపై విప్లవాత్మక ప్రభావం చూపనుంది" అని క్రెడాయ్ అధ్యక్షుడు శేఖర్ పటేల్ తెలిపారు. జీఎస్టీ తగ్గడంతో భారత సిమెంట్ పరిశ్రమ గ్లోబల్ పోటీదారులతో సమాన స్థాయిలో నిలుస్తుందని సిమెంట్ తయారీదారుల అసోసియేషన్ (సీఎంఏ) పేర్కొంది. ఇది పోటీతత్వాన్ని పెంచడంలో తోడ్పడుతుందని తెలిపింది. "స్టీల్ వంటి ఇతర కట్టడ నిర్మాణ పదార్థాలతో పోలిస్తే సిమెంట్పై అత్యధిక పన్ను విధించారు. ఇప్పుడు 18 శాతానికి తగ్గించడం ఇతరవాటితో సమానంగా ఉంది" అని సీఎంఏ అధ్యక్షుడు, శ్రీ సిమెంట్



మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరి తెలిపారు.

సిమెంట్పై పన్ను తగ్గింపుతో దేశ మౌలిక వసతుల ప్రాజెక్టులపై వేగం పెరగడంతో పాటు పరిశ్రమ విస్తరణకు ఊతమివ్వనుందని, భారత్ మల్టీ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా పయనించడానికి మరింత బలాన్ని అందిస్తుందని అదానీ సిమెంట్ యాజమాన్యం తెలిపింది. "ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు. విశ్వాసం, వేగం, లక్ష్యం అన్నీ కలగలిపిన సంకేతం. రాబోయే అభివృద్ధి దశ బలమైన, తెలివైన, సుస్థిరమైన పునాది మీద నిలుస్తుందన్న హామీ ఇది" అని అదానీ సిమెంట్ సీఈఓ వినోద్ బహేటీ పేర్కొన్నారు. ఇది రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద ఊరట అని గ్రాంట్ థార్న్టన్ భారత్ భాగస్వామి, ట్యాక్స్ కాంట్రవర్సీ మేనేజ్మెంట్ లీడర్ మనోజ్ మిశ్రా తెలిపారు. " గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో నిర్మాణ పదార్థాల ఖర్చు మొత్తం వ్యయాల్లో 30-35 శాతం ఉంటుంది. అందులో సిమెంట్ అత్యంత ఖరీదైనది" అని ఆయన తెలిపారు.

సీఎంఏ డేటా ప్రకారం భారత సిమెంట్ పరిశ్రమ వార్షికంగా దాదాపు 700 మిలియన్ టన్నుల ఇన్స్టాల్డ్ కెపాసిటీ కలిగి ఉంది. ప్రస్తుతం ఈ రంగంలో విలీనాలు జోరుగా జరుగుతున్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్నకు చెందిన అల్ట్రాటెక్, అదానీ గ్రూప్నకు చెందిన అదానీ సిమెంట్ చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయి.

# ఏపీ మద్యం కేసు వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంట్లో సిట్ తనిఖీలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

తిరుపతి గ్రామీణం పరిధిలోని తుమ్మలగుంటలో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం భారతదేశంలో పుట్టిన ఏ పౌరుడికైనా అడిగే హక్కు ఉంది




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

( సమాచార హక్కు చట్టం 2005) భారతదేశంలో పుట్టిన ఏ పౌరుడికైనా సమాచారం అడిగి హక్కు ఉంది section 6 (1) ప్రకారం సమాచారం అడిగే హక్కు ఉంది కానీ ( సమాచార హక్కు చట్టాన్ని దుర్యోనోగ పరుస్తున్న అధికారులు) అపహాస్యం అవుతున్న సమాచారహక్కు చట్టం పట్టింపు లేని అధికారులు చట్టం వారికీ చుట్టం అయిన విధంగా వారికీ నచ్చినప్పుడు సమాచారం ఇవ్వడం లేదా దస్త్రలు (రికార్డు )లు చినిగి పోయినాయి అని చెప్పడం సరి అయిన స్టాఫ్ లేరు అధికార పనుల లొ బిజీ గా వున్నాం అనడం వారి ఆఫీస్ నుండి వచ్చిన ఫైల్ కూడా వారి ఆఫీస్ లొ దొరక పోవడం పాల్వంచ లొ మాత్రమే న అన్ని చోట జరుగుతోందో అర్థం కావడం లేదు.. కావున సమాచారహక్కు చట్టం అధికారులకు చుట్టం కాకుండా వుండేలా చూడాలి అని కోరుకుంటూ వున్నా ... సమాచారం అడిగిన వారి వివరాలు బహిర్గతం చేస్తూ బెదిరింపులు కి దిగుతున్న వైనం.

# శుక్రవారం రోజు ఢిల్లీకి ఏపీ మంత్రి లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

శుక్రవారంప్రధాని మోదీతో భేటీకానున్న మంత్రి లోకేష్

# త్వరలోనే ఏపీ టెట్ నోటిఫికేషన్!




అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

ఏపీరాష్ట్రంలోని టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు మరో అప్డేట్ వచ్చేసింది. త్వరలోనే టెట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. ఈమేరకు విద్యాశాఖ ప్రకటన చేసింది. త్వరలోనే టెట్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని విద్యాశాఖ తెలిపింది. అర్హులైన వారినుంచి అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు పేర్కొంది. కొత్త నోటిఫికేషన్కు సంబంధించిన వెబ్సైట్ కూడా అందుబాటులోకి వచ్చింది. అయితే నోటిఫికేషన్ విడుదలయ్యాక అప్లికేషన్ తేదీలు, పేమెంట్ వివరాలను అప్డేట్ చేయనున్నారు.

# ఎవరికీ పట్టని పేదల గోడు

గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో గత రెండు నెలలుగా సంభవిస్తున్న అసాధారణ మరణాలపై అధికారుల అధ్యయనం కొనసాగుతోంది. రెండు నెలలుగా దాదాపు 30 మంది మృతి చెందినా వైద్యారోగ్య శాఖ అధికారులు మిన్నకుండిపోయారు. గుంటూరుకు కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామంలో పరిస్థితులపై జిల్లా అధికారులు రెండు నెలలుగా పట్టించుకోలేదు.

# ఉపాధ్యాయులకు తగ్గనున్న పనిభారం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

ఇప్పటి వరకు పాఠశాలకు సంబంధించిన ఆన్ లైన్ పనులు ఉపాధ్యాయులే చేయాల్సి వచ్చేది. ప్రభుత్వం ప్రతి పాఠశాలల సముదాయానికి ఒక కంప్యూటర్, సీఆర్పీలకు శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేసింది.

సీఆర్పీలే ఆన్లైన్లో నమోదు చేస్తారు

పాఠశాలలకు సంబం ధించిన వివరాలు నేరుగా సీఆర్పీలే ఆన్లైన్లో నమోదు చేస్తారు. విద్యార్థుల హాజరు, పరీక్షలు, మార్కుల నమోదు తదితర అన్ని పనులు వీరి ద్వారానే చేయిస్తారు. పాఠశాల లకు సంబంధించిన వివరాలు సముదాయం లోనే పూర్తవుతాయి.

# కేంద్ర మంత్రితో సమావేశం కానున్న భట్టి విక్రమార్క



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ఉదయం 11 గంటలకు ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాని కలవనున్నారు. ఇటీవల తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని వివరించి.. అందుకు సంబంధించిన నివేదికను కేంద్ర హోం శాఖ మంత్రికి సమర్పించనున్నారు.

# అసెంబ్లీకి ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ?



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4

వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చేందుకు భయపడుతున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానంటున్నారు. దానికి విచిత్రంగా తనకు హోదా ఇచ్చే ధైర్యం లేదని చంద్రబాబును సవాల్ చేస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉందా అని చంద్రబాబు మండిపడినా వారి డిమాండ్ మారడం లేదు. అయితే జగన్ కు హోదా లేకపోతే మేము ఎందుకు అసెంబ్లీకి వెళ్లకూడదు అని ఆరుగురు వైసీపీ సభ్యులు సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ ఆరుగురు ఎవరు అన్నది పక్కన పెడితే ఇలా అసెంబ్లీకి వెళ్తే మాత్రం జగన్ పరువు రోడ్డున పడుతుంది.

అనర్హతా వేటు పడుతుందన్న భయంలో ఎమ్మెల్యేలు

అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు పడుతుంది. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ కు ,సభకు సమాచారం ఇవ్వకుండా అరవై పని దినాలు హాజరు కాకపోతే అనర్హత వేటు వేయవచ్చు. అసెంబ్లీలో ప్రమాణం చేసిన తర్వాత వైసీపీ సభ్యులు హాజరు కాలేదు. ఒక్క రోజు హాజరు వేయించుకోవడానికి గవర్నర్ ప్రసంగానికి వచ్చారు కానీ.. అది చెల్లదని తేలింది. తర్వాత కొంత మంది దొంగ సంతకాలు పెట్టారు.దానిపైనా స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. అవి దొంగ సంతకాలని .. అసెంబ్లీలో ఆ సభ్యులెవరూ కనిపించలేదన్నారు. తమపై అనర్హతా వేటు వేయడానికే ఇలా చేస్తున్నారన్న అనుమానం వైసీపీ ఎమ్మెల్యేలలో ఉంది. ఈ నెలలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు హాజరు కాకపోతే.. అరవై రోజుల కోటా పూర్తయిపోతుంది. అందుకే ఆరుగురు ఎమ్మెల్యేలు తమలో తాము మాట్లాడుకుని అసెంబ్లీకి హాజరవ్వాలని నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. తాము హాజరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే పోరాడాలని అనుకుంటున్నారు. ఈ ఆరుగురు ఎవరు అన్నది వైసీపీలో అందరికీ క్లారిటీ ఉందని చెబుతున్నారు. వారిని ఆపేందుకు ప్రయత్నిస్తారా లేకపోతే.. వెళ్తేనే మంచిదని ప్రోత్సహిస్తారా అన్నది చూడాల్సి ఉంది. తొలి సారిగా ఎమ్మెల్యేలుగా గెలిచి అధ్యక్షా అనకపోతే ఇక ఎమ్మెల్యే పదవెందుకని వారనుకుంటున్నారు.

అనర్హతా వేటు పడితే జగన్ గెలవడమూ కష్టమే

అసెంబ్లీకి వెళ్లని కారణంగా అనర్హతా వేటు పడితే ప్రజలకు మొహం చూపించుకోలేరు. ప్రజలు కూడా మరి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నిస్తారు. అందుకే ఆ కారణంతో అనర్హతా వేటు పడితే గెలవడం దాదాపు అసాధ్యం. అందుకే ఎమ్మెల్యేలు పునరాలోచిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఏదో కారణంతో అసెంబ్లీకి వస్తారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆయన రాకుండా మిగతా ఎమ్మెల్యేలు వస్తే..ఆయనపై అనర్హతా వేటు వేయడానికి స్పీకర్ పెద్దగా ఆలోచించకపోవచ్చు.

# పోలవరం నిర్వాసితుల, గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి



అమరావతి : పోలవరం నిర్వాసితులు, ఏజెన్సీలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ బృందం గవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది. సమస్యలన్నీ విని వాటి పరిష్కారానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. గురువారం సాయంత్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణి, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఎఎస్ఆర్ జిల్లా కార్యదర్శి బి.కిరణ్, ఎ.అశోక్ గవర్నర్‌ను కలిసి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు, అలాగే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర వివరాలను గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. గవర్నర్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు వివరించిన అంశాల్లో ముఖ్యంగా పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాకపోవడంతో నిర్వాసితులు 10 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఇవ్వాల్సిన ప్యాకేజీ, భూములు, ఇంటి నిర్మాణాలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నిర్వాసితుల గ్రామాలు గుర్తించడంలో కూడా తీవ్ర వైఫల్యం ఉందని, నిర్మించిన నిర్వాసిత కాలనీల్లో మంచినీరు, రోడ్లు, నాసిరకమైన ఇళ్ల నిర్మాణం, మరుగుదొడ్లు, వీధిలైట్లు, రేషన్ షాపులు, స్మశాన వాటికల వంటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఉపాధిలేక నిర్వాసితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిఓ నెంబర్ 3 పునరుద్ధరించి గిరిజన యువతకు 100 శాతం ఉద్యోగాలు వచ్చేటట్లు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని, గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని కోరారు. గిరిజన ప్రాంతంలో హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వాలు సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించి ప్రయివేటు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. పోలవరం ప్రాంతంలో గతంలో గిరిజనులకు ఇచ్చిన ఎల్‌టిఆర్ భూములని, ఇప్పుడు ఆ భూములనే మళ్లీ గిరిజనులకు ఇవ్వడానికి భూసమీకరణకు ప్రభుత్వం పూనుకోవడం సరైంది కాదని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రయివేటు పంప్డ్ స్టోరేజీ పెట్టాలని ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని వివరించారు. ఈ ప్రాంతం 5వ షెడ్యూలులో ఉందని, పెసా, అటవీ హక్కుల కమిటీ ఆమోదం లేకుండా ఏకపక్షంగా నిర్ణయించారని వివరించారు. గ్రామ సభలు పెట్టలేదని, 1/70 చట్టం ఉన్న ప్రాంతాన్ని పరిరక్షించాల్సింది

# విద్యార్థులకు గుడ్ న్యూస్, రేపు స్కూళ్లు బంద్.

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 4 విద్యార్థులకు సంతోషకరమైన వార్త చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించింది. ఈ వార్తతో విద్యార్థులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇంతకీ రేపు సెలవు ఎందుకు ఇచ్చారు? అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

స్కూళ్ల హాలీడేకు ప్రధాన కారణం

సెప్టెంబర్ 5ను పలు రాష్ట్రాలు సెలవు దినంగా పాటిస్తున్నాయి. దానికి కారణం మిలాద్-ఉల్-నబి. ఇది ముస్లింలకు సంబంధించిన మతపరమైన వేడుక. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈ వేడుక సందర్భంగా సెలవు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. విద్యా క్యాలెండర్ లోనూ ఈ పండుగను ప్రత్యేకంగా మెన్షన్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటిస్తుంది. ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖలు రేపు సెలవు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశాయి. మిలాద్-ఉల్-నబి సందర్భంగా రేపు సెలవు ప్రకటిస్తున్నట్లు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తమిళనాడుమ సహా పలు ప్రభుత్వాలు ప్రకటించాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయనున్నట్లు తెలిపాయి.

వినాయ నిమజ్జం కూడా..

ఇక తెలంగాణ వ్యాప్తంగా రేపు




వినాయక నిమజ్జనం జరగనుంది. ఈ నేపథ్యంలో సెలవు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల నుంచి మొదలు కొని హైదరాబాద్ వరకు తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరనున్నాడు. వినాయక శోభాయాత్రలతో అన్ని ప్రాంతాలు కోలాహాలంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా గడపనున్నారు.హైదరాబాద్ సహా జిల్లాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున సెలవు ప్రకటించాలని నిర్ణయించింది. మొత్తంగా ఒకే రోజు ముస్లింల వేడుక అయిన మిలాద్-ఉల్-నబి, హిందువుల వేడుక అయిన గణేష్ నిమజ్జనం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. సెలవుకు సంబంధించిన వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను సంప్రదించి తెలుసుకోవాలని అధికారులు సూచించారు.

ఉత్తరాదిలో పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న సెలవులు

అటు ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో సెలవులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ సహా పలు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 5 వరకు సెలవులు ప్రకటించారు. అక్కడ గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అల్లకల్లోలం సృష్టించాయి. పలు జిల్లాల్లో రహదాలు ధ్వంసం అయ్యాయి. బ్రిడ్జిలు కూలిపోయాయి. విద్యా సంస్థలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాయి. వాతావరణ పరిస్థితులు చక్కబడే వరకు విద్యాసంస్థల మూసివేత కొనసాగుతుందని పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా వెల్లడించాయి.

# గ్రామ పంచాయతీల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లుప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ లేఖ

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 4 వచ్చే ఏడాది ఏప్రిల్ 2కు ముగుస్తున్న సర్పంచుల గడువు గ్రామ పంచాయతీ ఎన్నికల పదవీ కాలం వచ్చే ఏడాది ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు కార్యకలాపాలను నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ లేఖ రాసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 2వ తేదీ నాటికి గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగియనుంది. అప్పటిలోపు ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. అందుకోసం సర్పంచ్లు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు, డీలిమిటేషన్, ఖరారు వంటి ముందస్తు ఎన్నికల కార్యకలాపాలను పూర్తి చేయాల్సి ఉంది.

ప్రీ ఎలక్షన్ షెడ్యూల్..

డీలిమిటేషన్, రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియను అక్టోబరు 15లోగా పూర్తి చేసుకోవాలి.






అక్టోబరు 16 నుంచి నవంబరు 15లోపు వార్డుల వారీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి.

నవంబరు 1 నుంచి 15 దాకా రిటర్నింగ్ అధికారులను నియమించుకోవాలి.

నవంబరు 16 నుంచి పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకుని తుది జాబితా సిద్ధం చేయాలి.నవంబరు 30 లోగా ఎన్నికల కసరత్తు పూర్తి చేయాలి.

రిజర్వేషన్ల ప్రక్రియను డిసెంబరు 15 లోగా పూర్తి కావాలి.

డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతోను, సీనియర్ అధికారులతోను సమావేశం నిర్వహించాలి.

2026 జనవరి నుంచి గ్రామ పంచాయతీలకు, జూలై నుంచి ఎంపీటీసీ/ జడ్పీటీసీలకు ఎన్నికల ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని నీలం సాహ్నీ తెలిపారు.

# అమెరికా టారిఫ్ పెంపుపై రేపు వామపక్షాల నిరసన

గుంటూరు : అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు శనివారం నిర్వహించే నిరసనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సి. హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సి. హెచ్.బాబురావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతం పెంచుతున్నట్లు ప్రకటించారని, ఇవే కాకుండా ఆయిల్ మా వద్ద కాకుండా రష్యా వద్ద కొంటే మరింతగా టారిఫ్‌లు పెంచుతామని బెదిరిపులకు దిగుతున్నారన్నారు. టారిఫ్‌ల పెంపుదలతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఆక్వా, టెక్స్‌టైల్, గార్మెంట్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు మన రాష్ట్రం నుండి ఎగుమతులు అవుతున్నాయని, వీటి ధరలు పడిపోవడంతో సుముద్రతీర ప్రాంతంలోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో స్పిన్నింగ్ మిల్లులపై ప్రభావం పడుతుందని, వీటిల్లో ఎక్కువగా మహిళా శ్రామికులు పనిచేస్తున్నారని అన్నారు.

## ఉప ముఖ్య మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఒకరోజు ముందుగానే ఉపాధ్యాయ దినోత్సవం ప్రారంభం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు మొత్తం 2 వేల మందికి పవన్ కల్యాణ్ (లేడీస్‌కి చీరలు , జెంట్స్‌కి ప్యాంట్-షర్ట్ ) కానుకలు పంపిణీ !! విద్యార్థులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు !!

## తాగునీటి సరఫరాకు ఆటంకం రాకూడదు..

**నిరంతర నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలి. మంత్రి వాకిటి శ్రీహరి**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. అధికారులను ఆదేశించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని, రాబోయే రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం వచ్చినా అధికారులపై చర్యలు తప్పవని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హెచ్చరించారు. గురువారం మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్, సత్యసాయి అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి కోసం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో పకడ్బందీగా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని అన్నారు . సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

12,28 శాతం శ్లాబ్‌లు తొలగింపు. 5,18 శాతం శ్లాబ్‌లు కొనసాగించాలని నిర్ణయం. విలాస వస్తువులపై 40 శాతం పన్ను వేయాలని నిర్ణయం. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ రద్దు. ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ శ్లాబ్‌లు అమలు.

## నేడు ఏపీ కేబినెట్ భేటీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

గురువారంరోజు ఉదయం 11 గం.లకు సచివాలయం మొదటి బ్లాకులో సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్ సమావేశం జరగనుంది. రాజధాని భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్. అమరావతి ప్రాజెక్టులకు కొత్త ఎస్పీవీ. ఎస్ఐపీబీ, సీఆర్డీఏ అథారిటీ ప్రతిపాదనలపై కీలక నిర్ణయం. అసెంబ్లీ సమావేశాలపై చర్చించే అవకాశం.


## రేపు రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులు బంద్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమకు ప్రతి నెల రూ.5 వేలు గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్ల డిమాండ్ ఎన్నికల ముందు తమకు అనేక హామీలు ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా ఒక్కటి కూడా అమలు చేయలేదని మండిపడ్డ రేషన్ డీలర్ల సంఘం అద్యక్షుడు బత్తుల రమేష్ బాబు రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ రేషన్ షాపుల బంద్‌కు పిలుపునిచ్చిన తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం.

## వ్యక్తిగత ఆరోగ్య / జీవిత భీమా పై ఇక నుండి జి ఎస్ టి లేదు.




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

థర్మామీటర్, మెడికల్ ఆక్సిజన్, ఆరోగ్య పరీక్షల కిట్స్ మీద జి.ఎస్.టి 12% నుండి 5% కి తగ్గింపు. తల నూనె, షాంపూ, టూత్ పేస్ట్, సబ్బు, టూత్ బ్రష్, షేవింగ్ క్రీమ్ మీద జి.ఎస్.టి 18% నుండి 5%కి తగ్గింపు.లి వెన్న, నెయ్యి, చీస్ , డైరీ ఉత్పత్తులు, ముందే ప్యాకింగ్ చేసిన చిరుతిళ్ళు , మిక్చర్స్ - శిశువుల బాటిల్స్ ంనాప్కిన్స్, డైపర్స్ మీద జి.ఎస్.టి 12% నుండి 5% కి తగ్గింపు.

## కూటమి ఎమ్మెల్యేల అరాచకం

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో అత్యధిక మంది కూటమి ఎమ్మెల్యేలు వసూల్ రాజాలుగా మారి అరాచకం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్రతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్లుగా మా, ప్రజలను బెదిరిస్తూ కాలం చెల్లిన ఫ్యాక్షన్ భాష వాడుతున్నారని విమర్శించారు. గొంతులు కోసే ఫ్యాక్షన్ భావజాలాన్ని ఎవరూ సహించరని అన్నారు. ప్రజాప్రతినిధులుగా ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన ఎమ్మెల్యేలు వారిని బెదిరించి దోచుకుంటున్నారని తెలిపారు. సుగాలి ప్రీతి తల్లి గురించి జనసేన నాయకులు అన్యాయంగా మాట్లాడుతున్నారని, 2017లో ఈ ఘటన జరిగిన సమయంలో పవన్‌కల్యాణ్ గొంతుచించుకుని ప్రచారం చేశారని, ఇప్పుడు మౌనంగా ఉండటం తగునా అని అడిగారు. సిబిఐకి కేసు అప్పగించామని చేతులు దులుపుకుంటున్నారని, రాష్ట్ర పరిధిలో ఉన్న సిఐడిని గత ప్రభుత్వం లాగానే రాజకీయ నేతలను వేధించేందుకు వాడుకుంటున్నారన్నారు. మహిళల గురించి తప్పుగా మాట్లాడే ఎంఎల్ఎలపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినందువల్ల ప్రయోజనం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు

రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులను ఇబ్బంది పెడుతున్నారని శ్రీనివాసరావు చెప్పారు.

## ట్రంప్ ప్రభుత్వానికి కోర్టులో గట్టి షాక్ హార్వర్డ్‌కు అనుకూలంగా కీలక తీర్పు

**హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి అనుకూలంగా ఫెడరల్ కోర్టు తీర్పు**
**బిలియన్ల డాలర్ల పరిశోధన నిధుల నిలిపివేత చట్టవిరుద్ధమని స్పష్టీకరణ**
**యూదు వ్యతిరేకతను ప్రభుత్వం ఒక సాకుగా చూపిందన్న న్యాయమూర్తి**
**ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమని, సైద్ధాంతిక దాడి అని వ్యాఖ్య**
**కోర్టు తీర్పును తోసిపుచ్చిన వైట్‌హౌస్, విద్యాశాఖ**




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4 ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయం విషయంలో ట్రంప్ ప్రభుత్వానికి అమెరికా ఫెడరల్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యూనివర్సిటీకి కేటాయించిన బిలియన్ల డాలర్ల పరిశోధన నిధులను నిలిపివేయడం చట్టవిరుద్ధమని కోర్టు బుధవారం స్పష్టం చేసింది. యూదు వ్యతిరేకతను (యాంటీ-సెమిటిజం) ఒక సాకుగా చూపి, దేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వం సైద్ధాంతిక దాడికి పాల్పడిందని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఫర్ మసాచుసెట్స్ జడ్జి అల్లిసన్ బరోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు.


వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది ఏప్రిల్ 11న ట్రంప్ యంత్రాంగం హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి పలు డిమాండ్లతో కూడిన లేఖను పంపింది. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకతను అరికట్టాలని, కొన్ని మైనారిటీ వర్గాలకు అనుకూలంగా ఉండే వైవిధ్య (డైవర్సిటీ), ఈక్విటీ, ఇన్‌క్లూజన్ కార్యక్రమాలను పూర్తిగా రద్దు చేయాలని ఆదేశించింది. అయితే, ఈ డిమాండ్లను హార్వర్డ్ తిరస్కరించడంతో ఏప్రిల్ 14న ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. బహుళ-సంవత్సరాల గ్రాంట్ల కింద రావాల్సిన 2.2 బిలియన్ డాలర్లతో పాటు, 60 మిలియన్ డాలర్ల కాంట్రాక్టు విలువను ఫ్రీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

ప్రభుత్వ చర్య అమెరికా రాజ్యాంగంలోని మొదటి సవరణ, పౌర హక్కుల చట్టంలోని టైటిల్ - నిబంధనలను ఉల్లంఘించేలా ఉందని జడ్జి బరోస్ తన తీర్పులో పేర్కొన్నారు. "మనం యూదు వ్యతిరేకతపై పోరాడాలి. అదే సమయంలో మన హక్కులను, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవాలి. ఒకదాని కోసం మరొకదాన్ని త్యాగం చేయాల్సిన అవసరం లేదు" అని ఆమె అభిప్రాయపడ్డారు. ఆలస్యంగానైనా హార్వర్డ్ ద్వేషపూరిత ప్రవర్తనను ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటోందని, రాజ్యాంగం ప్రకారం విద్యా స్వేచ్ఛను కాపాడటం కోర్టుల బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి విచారణ లేకుండానే హార్వర్డ్‌కు అనుకూలంగా ఆమె తీర్పు ఇచ్చారు.

అయితే, ఈ తీర్పును ట్రంప్ యంత్రాంగం తోసిపుచ్చింది. "పన్ను చెల్లింపుదారుల డాలర్లపై హార్వర్డ్‌కు రాజ్యాంగబద్ధమైన హక్కు లేదు. భవిష్యత్తులో కూడా గ్రాంట్లకు అనర్హులుగా ఉంటారు" అని వైట్‌హౌస్ ప్రతినిధి లిజ్ హస్టన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను వేధింపుల నుంచి కాపాడటంలో హార్వర్డ్ విఫలమైందని ఆమె ఆరోపించారు.

ఇదే తరహాలో విద్యాశాఖ కూడా స్పందించింది. "ఈ తీర్పు ఆశ్చర్యం కలిగించలేదు. దేశ విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేసే మా ప్రయత్నాలు కొనసాగుతాయి" అని విద్యాశాఖ ప్రతినిధి మాడీ బీడర్‌మాన్ పేర్కొన్నారు.

## బతకాలంటే రూ.500 కోట్లు ఇవ్వు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భోపాల్: మహిళా న్యాయమూర్తికి బెదిరింపు లేఖ అందింది. బతికి ఉండాలంటే ఐదు బిలియన్లు (రూ.500 కోట్లు) ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. బందిపోటు నాయకుడు హనుమాన్ ముఠా సభ్యుడి పేరుతో అందిన స్పీడ్ పోస్ట్ కలకలం రేపింది. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తియోంథార్‌లోని మొదటి సివిల్ జడ్జి మోహినీ భదోరియాకు ఒక స్పీడ్ పోస్ట్ అందింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుంచి పంపిన అందులో బెదిరింపు లేఖ ఉన్నది. 'నువ్వు బతికి ఉండాలనుకుంటే ఐదు బిలియన్లు (రూ.500 కోట్లు) చెల్లించాలి. సెప్టెంబర్ 1న సాయంత్రం 7:45 గంటలకు ఉత్తరప్రదేశ్‌లోని బద్‌గడ్ అడవిలో ఆ డబ్బు అందజేయాలి. దీనిని విస్మరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి' అని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు. గతంలో మధ్య భారత్‌ను తారెత్తించిన చంబల్ బందిపోటు నాయకుడు 'హనుమాన్ ముఠా'కు విధేయుడిగా పేర్కొన్న వ్యక్తి సంతకం ఉన్నది. కాగా, జడ్జికి అందిన ఈ బెదిరింపు లేఖ కోర్టులో కలకలం రేపింది. ఇది చూసి న్యాయమూర్తి మోహినీ భదోరియా షాకయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ వివేక్ సింగ్ వెంటనే స్పందించారు. దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాకు చెందిన ఒక అనుమానితుడిని గుర్తించారు. అతడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను పంపారు. అలాగే రేవాలోని కోర్టులు, న్యాయమూర్తుల భద్రతను కట్టుదిట్టం చేశారు.

## 'డల్లాస్'లో బాపట్ల వాసి మృతి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



మార్టూరు రూరల్ : ఉన్నత చదువుల కోసం అమెరికాలోని డల్లాస్‌కి వెళ్లిన బాపట్ల జిల్లా మార్టూరు యువకుడు పాటిబండ్ల లోకేష్ (27) మరణించారు. స్నేహితులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం%ౌ% ఇంకొల్లు మండలం భీమవరం గ్రామానికి చెందిన పాటిబండ్ల వేణుబాబు గ్రానైట్ వ్యాపారం నిమిత్తం మార్టూరు చౌదరి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయన పెద్ద కుమారుడు లోకేష్ మూడేళ్లక్రితం అమెరికాలోని బోస్టన్‌లో ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా చేరారు. గురువారం ఉదయం తను ఉండే అపార్ట్‌మెంట్ పైన స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లి, ఎంతకూ రాకపోవడంతో స్నేహితులు పైకి వెళ్లి చూశారు. స్విమ్మింగ్ పూల్‌లో నిర్జీవంగా పడి ఉన్న లోకేష్‌ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. మార్టూరులో ఉన్న కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. సోమవారం మృతదేహం ఇండియాకు చేరుకునే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# జగన్ ఫోటోతో సదరం ధృవపత్రం జారీ


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ - వార్డు సచివాలయాల శాఖ
AP SWS AA 08500048
CERTIFICATE FOR PERSON WITH DISABILITY
Medical Board: Government General Hospital, Guntur
Date of Issue: 20/02/2025
Dr.MADA HARIKA
MS,OPTHALMOLOGY
Assistant professor
Dr.S.V RAMANA
MS,ORTHO
Chairman, Medical Board
Signature valid
GOVERNMENT OF ANDHRA PRADESH
GSWS
Note : This is a Digitally Signed Certificate, does not require physical signature and this certificate can be verified at www.gramawardsachivalayam.ap.gov.in by furnishing the application number mentioned in the Certificate.
ANDHRA PRADESH

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

గుంటూరులో కూటమి అధికారంలోకొచ్చి పదిహేను నెలలవుతున్నా కొంతమంది వార్డు సచివాలయాల సిబ్బంది గత ప్రభుత్వ వాసన వీడలేకపోతున్నారు.

# సచివాలయంలో చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ బేటి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

గురువారంరోజు అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటిలో సహచర మంత్రులతో కలిసి పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ .పలు అంశాలపై కూలంకుశంగా చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

# షాద్ నగర్ జి హెచ్ ఆర్ కాలనీ లో శబరిమలై అయ్యప్పస్వామి దేవాలయం ఆకారం లో ప్రతిష్టించిన గణనాథుడు

## శ్రీ శ్రీ శ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి,శ్రీశ్రీశ్రీ సతిషన్ నాయర్ గురుస్వామి శిష్య బృందం వారిచే వినాయక మహా పూజ మరియు భజన కార్యక్రమం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

దోస్తాన్ గణేష్ మండల్ వారి ఆధ్వర్యంలో రేపు అనగా 05-09-2025 నాడు శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు గురుబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో జి ఎచ్ ఆర్ కాలనీ లో శబరిమలై అయ్యప్పస్వామి దేవాలయం ఆకారం లో ప్రతిష్టించిన గణనాథుడు వద్ద శ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి,శ్రీశ్రీశ్రీ సతిషన్ నాయర్ గురుస్వామి శిష్య బృందం వారిచే వినాయక మహా పూజ మరియు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి గురుస్వామి భక్త సమాజం మరియు ప్రజలు హాజరుకావాలని కోరిన దోస్తాన్ని గణేష్ మండల్, జి హెచ్ ఆర్ కాలనీ,షాద్ నగర్.

# ఉత్తమ అధ్యాపకులకు అవార్డులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

హైదరాబాద్ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన వర్సిటీ, పాలమూరు వర్సిటీ, మహాత్మాగాంధీ వర్సిటీ, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు.

# ములుగు మున్సిపాలిటీలో ఐదు నెలలుగా జీతం రాక మున్సిపల్ కార్మికుడు ఆత్మహత్య



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ కష్టంగా మారి పురుగుల మందు తాగి ఆత్మహత్య ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తూ, గత ఐదు నెలల జీతం రాలేదని మంగళవారం రాత్రి 7 గంటల వరకు అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయిన మున్సిపల్ కార్మికుడు మైదం మహేష్(30) తన తోటి కార్మికులకు రెండు నెలల జీతం ఇచ్చి, తనకు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మహేష్ దీంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని ఆవేదనతో పురుగుల మందు తాగడంతో, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి మృతి చెందిన మహేష్

# కరీంనగర్లో వినూత్న రీతిలో నిరసన



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

రోడ్డు పైన నేను ఏది ధరించక పోయినా, అన్నింటికీ ఫైన్ కడుతున్నాను.. అసలు రోడ్లే సరిగా లేవు, మరి మీరు నాకెంత ఫైన్ కడతారు అంటూ ప్లకార్డుతో నిరసన కరీంనగర్ - రేకుర్తి చౌరస్థలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు అద్వానంగా ఉందని.. కరీంనగర్ - నిజామాబాద్ నేషనల్ హైవే అయినప్పటికీ అధికారులు గాని పొలిటికల్ లీడర్స్ గాని ఎవరూ పట్టించుకోవడం లేదని కోట శ్యామ్ కుమార్ అనే వ్యక్తి నిరసన రోడ్డు పైన నేను ఏది ధరించక పోయినా అన్నింటికీ ఫైన్, జి.ఎస్.టి.లు, రోడ్డు టాక్స్ కడుతున్నాను, కానీ అసలు రోడ్లే సరిగా లేవు.. మరి మీరు నాకెంత ఫైన్ కడతారు అని కరీంనగర్ కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ ని ప్రశ్నిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన.

# ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హెూల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# ఉప సంఘ సమావేశం హెూం మంత్రి అనిత అధ్యక్షతన






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం హెూంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో జరిగింది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగు విస్తీర్ణం తగ్గుదలపై మంత్రివర్గ ఉపసంఘం ఆరా తీసింది. గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థిక మూలాలను ఛేదించి.. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని, కేసుల విషయంలో త్వరితగతిన ఛార్జిషీట్లు వేసి వారికి శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది

# విద్యార్థులతో టీచర్లూ భోజన

**ఫుడ్ పాయిజన్ సమస్యకు ఇదే పరిష్కారమన్న హైకోర్టు**
**వారు నాణ్యతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారని వ్యాఖ్య**
**విద్యార్థులు స్కూల్ పనుల్లో భాగస్వాములైతే తప్పేంటి? అని ప్రశ్న**
**తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేశానన్న సీజే**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 4**

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అక్కడే భోజనం చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. ఫుడ్ పాయిజన్ (కలుషితాహారం) ఘటనల సమస్యను ఇది పరిష్కరిస్తుందని అభిప్రాయపడింది. నాణ్యతపై వారు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది. ప్రతీ స్కూల్ విద్యార్థికి ఎంత మొత్తంలో ఆహారం ఇస్తారు? ఏమేమి ఇస్తారు? ఎలా అందిస్తారు? న్యూట్రిషన్ ఎలా లెక్కిస్తారు?.. ఇలా పూర్తి వివరాలతో స్థాయి నివేదికను అందజేయాలని ఆదేశించింది.


శ్రమను గౌరవించే గుణం అలవడాలంటే ముందు కష్టం తెలియాలని.. విద్యార్థులు పాఠశాల పనుల్లో భాగస్వామ్యమైతే తప్పేంటని ప్రశ్నించింది. చిన్నతనం నుంచే వారికి తమ పనులు తాము చేసుకోవడం అలవాటు చేయాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ ఈ నెల 19కి వాయిదా వేసింది.

ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కమిటీని నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కీతినీడి అఖిల్ శ్రీ గురు తేజ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించిన వివరాలు సమర్పించేలా సర్కార్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్ ధర్మాసనం తాజాగా బుధవారం విచారణ చేపట్టింది.

ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు..

పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినించారు. 'రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. చట్టప్రకారం స్వచ్ఛమైన పౌష్టికాహారం అందించాలి. కానీ ప్రభుత్వం సరిగా అమలు చేయని కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు



గురువుతున్నారు.

ఇదే హైకోర్టు మార్గదర్శకాలు జారీ చేసినా, ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినా.. ఆహార కల్తీ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రిన్సిపాల్ లేదా వార్డెన్.. రోజూ కిచెన్, స్టోర్ రూమ్ తనిఖీలు చేయాలి. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి. ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించేందుకు అనుమతించాలి. కానీ ఇది జరగడం లేదు..'అని చెప్పారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాం..

అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'ఫుడ్ పాయిజన్ కారణంగా ఎవరూ చనిపోలేదు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చగా, మరుసటి రోజు డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి ఘటనల్లో బాధ్యులైన, నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజనం, టిఫిన్ అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. మధ్యాహ్న భోజన నిర్వహణపై కమిటీని ఏర్పాటు చేశాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం తరఫున కూడా ఓ సభ్యుడు ఉన్నారు..'అని నివేదించారు.

వ్యక్తిగతంగా ఎవరి పనైనా చేస్తేనే తప్పు

సీజే జోక్యం చేసుకుని.. రోజూ పిల్లలతో టీచర్ కూడా కలిసి అక్కడే భోజనం చేసే ప్రక్రియ చేపడితే ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులు పని చేయడం తప్పుకాదని, వ్యక్తిగతంగా ఎవరి పనులైనా చేస్తే మాత్రమే తప్పుబట్టాలన్నారు. తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేశానని గుర్తు చేసుకున్నారు.

# వరుసగా ఏడవసారి అగ్రస్థానంలో ఐఐటి మద్రాస్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా అన్ని విభాగాల్లో అత్యుత్తమ విద్యాసంస్థగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- మద్రాస్ (ఐఐటి మద్రాస్) మరోసారి తన స్థానాన్ని పదిలపరుచుకుంది. వరుసగా ఏడోసారి అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి) బెంగళూరు, ఐఐటి ముంబయి ఈ కేటగిరీలో వరుసగా రెండు, మూడోస్థానాల్లో నిలిచాయి. గతేడాది ఇవి వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలవడం గమనార్హం.

నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) -2025 రూపొందించిన పదవ ఎడిషన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి గురువారం విడుదల చేశారు. ఎన్ఐఆర్ఎఫ్ పదవ ఎడిషన్‌లో 17 విభాగాలకు అవార్డులు ప్రకటించబడ్డాయని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. మరిన్ని సంస్థలు ఈ జాబితాలో చేరాయని అన్నారు. ఇది మన ఉన్నత విద్యారంగం సాధించిన స్థిరమైన వృద్ధిని చూపుతోందని అన్నారు.

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా దేశంలోనే అత్యుత్తమ లా కాలేజీగా, ఢిల్లీలోని ఎయిమ్స్ ఉత్తమ వైద్య, దంత కళాశాలగా ర్యాంక్ సాధించాయి. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వ్యవసాయానికి ఉత్తమ విద్యాసంస్థగా ఎంపికైంది. అలాగే పరిశోధనలో బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఉత్తమంగా నిలిచింది.

ఇన్నోవేషన్ ర్యాంకింగ్ విభాగంలో ఐఐటి -మద్రాస్ మొదటి స్థానంలో నిలవడమే కాక ఉత్తమ ఇంజనీరింగ్ సంస్థ హెూదాను కూడా పొందింది. రెండో స్థానంలో ఐఐటి -ఢిల్లీ నిలిచింది.

ఉత్తమ రాష్ట్ర ప్రభుత్వ యూనివర్శిటీగా కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్శిటీ, చెన్నైలోని అన్నా యూనివర్శిటీలు నిలిచాయి. ఉత్తమ ఓపెన్ యూనివర్శిటీగా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ-ఢిల్లీ, స్కిల్స్‌లో ఉత్తమ




యూనివర్శిటీగా సింబయాసిస్ స్కిల్స్ అండ్ ప్రొఫెషనల్ యూనివర్శిటీ నిలిచింది.

ఉత్తమ యూనివర్శిటీగా ఐఐఎస్‌సి బెంగళూరు అత్యుత్తమ ర్యాంక్ పొందగా, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు) న్యూఢిల్లీ మరియు మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

మేనేజ్‌మెంట్ విభాగంలో ఉత్తమ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) అహ్మదాబాద్ అత్యుత్తమ ర్యాంకును సాధించగా, ఐఐఎం బెంగళూరు, ఐఐఎం కోజికోడ్‌లు తరువాతి స్థానాల్లో నిలిచాయి.

ఫార్మసీ విభాగంలో ఉత్తమ సంస్థగా జామియా హమ్‌దార్ద్ ,న్యూఢిల్లీ మొదటి ర్యాంకులో నిలవగా, బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్- పిలానీ, చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్శిటీ రెండు,మూడు స్థానాల్లో నిలిచాయి.

ఉత్తమ కళాశాల విభాగంలో మొదటి మూడు స్థానాలను వరుసగా ఢిల్లీ హిందూ కళాశాల, మిరండా హౌస్ మరియు హన్స్‌రాజ్ కాలేజీలు గెలుచుకున్నాయి.

ఆర్కిటెక్చర్ మరియు ప్లానింగ్‌లో ఐఐటి రూర్కీ అగ్రస్థానంలో నిలిచింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కోజికోడ్ మరియు ఐఐటి ఖరగ్‌పూర్‌లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కొత్త విభాగం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలోనూ ఐఐటి మద్రాస్ మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.